రాగం : ఖరహరప్రియ (22వ మేళకర్త రాగం) (క)
కాపి థాట్ (హిం)
తాళం : ఆది (క), కహరువా (హిం)

రచన : రావులపర్తి భద్రిరాజు
సంగీతం : పున్నమరాజు సీత, అవసరాల సత్యవతి
గానం : పున్నమరాజు సీత, అవసరాల సత్యవతి

# 34. గోపీలోలుడు రమ్మన్నాడే

ప॥ గోపీలోలుడు రమ్మన్నాడే

గోవులపాలను తెమ్మన్నాడే ॥గోపీలోలుడు॥

చ॥1 మామిడి తోపుల మలుపులలోన

మానసమాతడు గైకొన్నాడే

మరచిపోదమని కనులు మూసినా

మరపురాక హృది కలచివైచెనే ॥గోపీలోలుడు॥

చ॥2 పున్నమి వెన్నెల పువ్వుల తేనెలు

పొంగుచు పొరలే తీయని వేళల

పూలనావలో యమునాతరగల

తేలిపోదమని బాస చేసెనే ॥గోపీలోలుడు॥